**పత్రికాప్రకటన** **కాకినాడ 28 .సెప్టెంబర్. 2019.**

రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రెండు సంవత్సరాల్లో ఐదు కోట్ల మందికి వైయస్సార్ కంటి వెలుగు ద్వారా వైద్య సేవలు అందించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని) తెలిపారు. శనివారం రంగరాయ వైద్య కళాశాలలో నిర్వహించిన కంటి వైద్యుల ఐదోవ ఐ ఫెస్ట్ 2019 కాన్ఫరెన్స్ లో ముఖ్య అతిథిగా ఉపముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సామాన్య ప్రజానీకానికి వైద్యసేవలు అందించడానికి తగిన ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో భాగంగానే వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమం అక్టోబర్ 10 నుంచి ప్రారంభిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కంటి వ్యాధులు గుర్తిస్తే అవసరమైన సర్జరీలు కూడా ఉచితంగా చేయించడం జరుగుతుందన్నారు. ఇంత భారీ ఎత్తున గతంలో ఎన్నడూ లేనంతగా వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమాలు చేపట్టి ప్రతి ఇంటిలోనూ కంటి వెలుగు నింపాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వివరించారు. రాష్ట్రంలో కర్నూలు, వైజాగ్ లో కంటికి సంబంధించిన రీసెర్చ్ సెంటర్ లు ఉన్నాయని, వీటిని కాకినాడ, విజయవాడలో ఏర్పాటు చేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు .ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కోరిన విధంగా ఐ.ఎమ్.ఏ భవన నిర్మాణానికి కావలసిన స్థలం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి తగిన విధంగా న్యాయం చేయడం జరుగుతుందని మంత్రి సభ్యులకు హామీ ఇచ్చారు.

వ్యవసాయ శాఖ మాత్యులు కురసాల కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ కంటి వెలుగు కార్యక్రమానికి ప్రైవేట్ కంటి వైద్య నిపుణులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. కంటి వైద్యం లో కాకినాడ ఎంతో ప్రసిద్ధి చెందిందని అలాంటి సమయంలో ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి ప్రైవేట్ కంటి వైద్యులు సంపూర్ణ సహకారం అందించాలని మంత్రి కోరారు .రాష్ట్ర విభజన అయిన తర్వాత రాష్ట్రంలో వైద్య సదుపాయాలు పెరగవలసిన ఆవశ్యకత వీటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు అన్నారు. వైద్యం పట్ల అవగాహనా లోపాలు ఉన్నాయని వీటిని అవగాహన చేసుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమాన సేవలు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి కన్నబాబు పేర్కొన్నారు.

పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత, స్థానిక శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, గన్నవరం శాసనసభ్యులు చిట్టిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 10వ తేదీ నుండి ప్రారంభించనున్న వైయస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం అయ్యే విధంగా సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బాబ్జి , జి జి హెచ్ సూపరింటెండెంట్ ఎం రాఘవేంద్ర రావు, డాక్టర్ మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )